
నవభూమి
www.navabhoomi.in
5
హైదరాబాద్
ఆదివారం
10, ఆగస్టు, 2025

# ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

**జనగామ నవభూమి ప్రతినిధి:** రాష్ట్రంలోని నియోజక వర్గ ప్రజలందరికీమాజీఉపముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.అక్కాతమ్ముళ్ల అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని ఎమ్మెల్యేపేర్కొన్నారు.ఈరాఖీ పౌర్ణమి పర్వదినాన్ని ప్రతి ఇంటా ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా జరుపుకొనే ఈరాఖీ పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా నిర్వహించుకోవాలని తెలిపారు.రక్షాబంధన్సంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని, ప్రజలలో సహోదర తత్వాన్ని మరింత పెంచుతుందని ఆయన ఆకాంక్షించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అందులో భాగంగానే ప్రభుత్వ పథకాలను మహిళల పేరుమీదనే అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గ్యాస్ సబ్సిడీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను మహిళల పేరుమీదనే అందిస్తున్నట్లు వెల్లడించారు. మహిళా సాధికారత కోసం రాష్ట్రంలో కోటిమందిమహిళలను కోటీశ్వరులను చేయడానికి డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్లు, సోలార్ ప్లాంట్లు డైరీ పౌల్ట్రీ ఫామ్లు రైస్ జిన్నింగ్ మిల్లులు ఏర్పాటు చేసి మహిళలు పారిశ్రామికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రోత్సాహం అందిస్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని మహిళా సంక్షేమానికి కృషి చేయడమే కాకుండా ఆడబిడ్డల ఆత్మ గౌరవం భద్రత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంకట్టుబడి పని చేస్తుందని తెలిపారు.తెలంగాణ ఆడపడుచులకు మరొకసారి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వేళలా అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



## మంత్రి శ్రీధర్ బాబుకు రాఖీ కట్టిన మండల కాంగ్రెస్ పార్టీ మహిళలు



**కాటారం,ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాండ్లు శనివారం రోజున రాఖీ పండుగ సందర్భంగా హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను మర్యాద పూర్వకంగా కలుసుకుని రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్రం లోని సోదరీ మను లందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశాడు.ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో, శుక సంతోషాలతో,అష్ట ఐశ్వర్యాల తో ఉండాలని కోరాడు.భారతీయ సంస్కృతిలో అన్నా చెల్లండ్ల బంధం ఎంతో పవిత్ర మైనదని,రాఖీ పండుగ ఈ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.ప్రతీ ఇంటా ఆనందం, సంతోషం వెల్లివిరియాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరి,భూపాలపల్లి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలుబాక సుజాత,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అయిత శకుంతల,రజిత, లక్ష్మీ,రజిత తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్టును పెంచుదాం..పర్యావరణాన్ని కాపాడుకుందాం



**మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 09, నవభూమి ప్రతినిధి:** రాఖీ పౌర్ణమి సందర్భంగా కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టేడియంలో పచ్చని చెట్లను పెంచుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్లకు రాఖీలు కట్టి, పర్యావరణ పరిరక్షణకు సంకల్పం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న కాళోజి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను తగ్గించడానికి ప్రతి ఒక్కరూ చెట్లు నాటి, వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. చెట్లే సకల ప్రాణులకు జీవనాధారం కావున, ప్రతి ఇంట్లో కనీసం ఒక మొక్కను నాటి పర్యావరణ రక్షణలో భాగస్వాములవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారు మైస నాగయ్య, పెద్ది వెంకన్న, గోనే శ్యాంరావు, దేవేందర్ రెడ్డి, వేల్పుల రవీందర్, కోడెం శ్రీనివాస్, జి. వెంకటేశ్వర్లు, దామోదర్ వెంకన్న, మల్లేష్, పగడయ్య, సామ సత్యం, బిక్షం, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షా బంధన్‌లో పాల్గొన్న పసునూరి నవీన్‌కుమార్

### బీఆర్ఎస్ పాలకుర్తి మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 09** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ కు తన స్వగృహంలో అక్కా తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా పసునూరి నవీన్ కుమార్ సోదరి మణులు రాఖీలు కట్టి స్వీట్స్ తినిపించి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పసునూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ...కుటుంబ బంధాలు, రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని, మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీ పండుగ తెలియజేస్తుందని, భారతీయ సంస్కృతికి, జీవనతాత్వికతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుందని, రాఖీని రక్షా బంధంగా భావించే ప్రత్యేక సంస్కృతి మనదని, అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలువాలని అక్కాచెల్లెళ్లు ఆకాంక్షిస్తారని అన్నారు.

## అక్కా చెల్లెళ్ళు అన్నదమ్ములకు ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు

### వరంగల్ ఎంపి డా.కడియం కావ్య

**జనగామ నవభూమి ప్రతినిధి:** ప్రజలకు,అక్కాచెల్లెళ్ళు అన్నదమ్ములకు వరంగల్ ఎంపి డాక్టర్,కడియం.కావ్య శనివారం శుభాకాంక్షలు తెలిపారు.అలకలు, పోట్లాటలు బుజ్జగింపులు ఊరడింపులు ఏళ్లు గడిచినా చెదరని ఆత్మీయ అనుబంధం ఈరాఖీ పండుగ అని అన్నారు.చిరునవ్వుకు చిరునామ మంచి మనసుకి మారు రూపానివి మమతలకు అక్కాతమ్ముళ్ల అనురాగ బంధం అన్నాచెల్లెళ్ల ఆత్మీయానుబంధం అనేదే ఈరక్షా బంధనం అన్నారు. అందమైన అనుబంధంఅంతులేని అనురాగం అన్నాచెల్లెల్ల బంధమే ఈ ప్రేమ ఆప్యాయతకు నిలువెత్తు రూపమే ఈరాఖీపండుగఅనికొనియాడారు తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా ప్రజలకు మరొకసారి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపు తున్నామని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం.కావ్య తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిది

- కాటారం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీటూరి మహేష్ గౌడ్
- కాటారంలో ఘనంగా యూత్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- సేవ,త్యాగం,సమానత్వం,యూత్ కాంగ్రెస్ మార్గదర్శక సూత్రాలు





**కాటారం,ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:**యూత్ కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాటారం మండల కేంద్రం లోని అంబేద్కర్ కూడలి వద్ద శనివారం రోజున కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి,అనంతరం యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిదని, దేశంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేస్తున్న కృషి కారణమని అన్నారు.ఈ రోజు యూత్ కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకుల తో కలిసి యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నాం అని,దేశానికి సేవ చేయాలనే సంకల్పం,ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని దృఢ నిశ్చయం,మరియు యువతలో జవాబు దారి తనం,యూత్ కాంగ్రెస్ అనేది కేవలం రాజకీయ వేదిక కాదని,ఇది దేశ సేవ కోసం యువతకి లభించిన గొప్ప అవకాశం అని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సామాజిక న్యాయం కోసం పోరాడుతూ,అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడదాం అని,దేశ సమగ్రతకు,అభివృద్ధికి కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు.మన నాయకుడు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు ల మార్గ దర్శకత్వంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపాడు. సమాజానికి దేశానికి సేవ చేస్తూ యూత్ కాంగ్రెస్ జెండాను ఎగర వేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా 65వ యువజన కాంగ్రెస్


# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 09:**పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రెడ్డి,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డిల ఆదేశాల మేరకు...జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ శనివారం యువజన కాంగ్రెస్ జెండా ఎగురవేశారు.ఈ సదర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ..ఒక నాయకునిగా ఎదగాలంటే తొలి మెట్టు యూత్ కాంగ్రెస్ అని,యూత్ కాంగ్రెస్ నుండి ఎంతో మంది ముఖ్యమంత్రులు అయ్యారని అని అన్నారు.నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ..ఒక పార్టీకి అత్యధికంగా యువత ఉన్న అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ అని, కరోనా కష్టకాలంలో దేశం మొత్తం మీద అంతో కొంతో సహాయం చేసిన పార్టీ అనుబంధ సంఘాలు ఏదైనా ఉంది అంటే అది యువజన కాంగ్రెస్ అని, అలాగే ఎన్నికల కమిషన్ ను అడ్డం పెట్టుకొని అధికారంలో ఉన్న బీజేపీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, అలాగే యువత సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కేవలం యువజన కాంగ్రెస్ మాత్రమే అని తెలిపారు.అలాగే పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ మాట్లాడుతూ...యువత కాంగ్రెస్ కి వెన్నుముక లాంటిదని, రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అన్ని విధాలుగా పోరాటాలు చెయ్యాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, పెద్దవంగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ, కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కమ్మగాని శ్రావణ్, శ్రీధర్,అశోక్, పులి వేణు, మధు, భాస్కర్, రవి, హరి చందర్, మహేందర్, వెంకన్న, లోడంగి అశోక్, వినోద్, సురేష్, రాజేష్, బాలెంల ఉమేష్, సంతోష్, సాయి, శిరీష్, కృష్ణ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాండ్ల కులస్తులకు బీసీ సర్టిఫికెట్‌లు జారీ చేయాలి

- కుల సంఘం సమావేశంలో డిమాండ్ చేసిన చల్ల నారాయణ రెడ్డి



**కాటారం,ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శనివారం రోజున గాండ్ల (రెడ్డి గాండ్ల) సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కుల ప్రతినిధి చల్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ గాండ్ల (రెడ్డి గాండ్ల) కులస్తులకు ఇంతకుముందు మాదిరి గానే బీసీ సర్టిఫికెట్ లు జారీ చేయాలని డిమాండ్ చేశాడు.1974 సంవత్సరం మరియు అంతకు ముందు పూర్వం నుండి గాండ్ల కులస్థులు బీసీ (బి) సీరియల్ నెంబర్ 6 లో కుల సర్టిఫికెట్ లో పొందడం జరిగిందని,దీని వల్ల రెడ్డి గాండ్ల కులస్థులు విద్యా, ఉద్యోగ,రాజకీయ ఇతర రంగాలలో అనేక ప్రయోజనాలు పొందారని పేర్కొన్నాడు.రెడ్డి గాండ్ల కులం నుండి కాటారం మండలంలో సర్పంచ్ లుగా, ఎంపీటీసీ లుగా ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందారని అన్నాడు.ముఖ్యమంత్రిగా రోశయ్య ఉన్నప్పుడు మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో 500 మందితో పోయి కొలువగా గాండ్ల కులస్తులకు బీసీ సర్టిఫికెట్ లు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ లకు ఆదేశాలు ఇచ్చారని, మళ్ళీ తర్వాత మంత్రి శ్రీధర్ బాబు వేరే కులం వారితో అభ్యంతరాలు వేయించి ఆ సర్టిఫికెట్ లు ఇవ్వకుండా ఆపాడని ఆరోపించాడు.మంత్రి శ్రీధర్ బాబు ఇప్పటికీ కూడా అనేక బహిరంగ సభలలో మాట ఇచ్చాడని,కానీ అమలు చేయడంలో జాప్యం ఎందుకో అర్థం కావడం లేదని పేర్కొన్నాడు.రెడ్డి గాండ్ల కులం పై ఎందుకు స్పందించడం లేదో తెలుస్తాలేదని,మంత్రి శ్రీధర్ బాబు తలుచుకుంటే బీసీ కమిషన్ కు చెప్పి పని చేయించ వచ్చని పేర్కొన్నాడు.ఇప్పటికే విద్యార్థులు విద్యాలయాల్లో సీట్లు రాక,నిరుపేద విద్యార్థులు చదువ లేక పోతున్నారని,ఇప్పటికైనా మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకుని గాండ్ల (రెడ్డి గాండ్ల) కులస్తులకు బీసీ సర్టిఫికెట్ లు వెంటనే జారీ చేయించాలని డిమాండ్ చేశాడు.ఈ కార్యక్రమంలో బొమ్మన భాస్కర్ రెడ్డి,వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి,నాగుల లక్ష్మారెడ్డి,సూరం మహేష్, చీర్ల తిరుపతి రెడ్డి,గండు మల్లారెడ్డి,కంకణాల మల్లారెడ్డి,చీర్ల అశోక్ రెడ్డి,పోటు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో దొంగతనం 13 తులాల బంగారు ఆభరణాల అపహరణ

**రామకృష్ణాపూర్-నవభూమి:** పట్టణంలోని స్థానిక పద్మావతి కాలనీ లో ఒకరి ఇంట్లో దొంగలు పడి13 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించారు.పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లిలో సింగరేణి ఉద్యోగం చేసే మేకల రాజయ్య స్థానిక పద్మావతి కాలనీలో కొత్త ఇల్లు నిర్మాణం చేసుకుంటున్నాడు.శుక్రవారం వరలక్ష్మి వ్రతం ఉన్నందున భూపాలపల్లి నుండి కుటుంబ సమేతంగా కొత్త ఇంటికి వచ్చి పూజ నిర్వహించుకున్నారని అనంతరం నిద్రపోయి మరుసటి రోజు ఉదయం సుమారుగా 3గంటలకు నిద్రలేచి చూసే సరికి ఇంటిలోని వస్తువులు చిందరవందరగా పడవేసి ఉన్నాయని తెలిపారు.నిద్రపోయే ముందు బ్యాగులో పెట్టినటువంటి 13 తులాల బంగారు ఆభరణాలు కనపడలేదని బాధితుడు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## రాఖీ సందర్భంగా సీఎం రేవంత్‌కు రాఖీ కట్టిన ఝాన్సీరెడ్డి

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి





**పాలకుర్తి నవభూమి ఆగస్టు 09:**హైదరాబాద్:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్యమంత్రికి తిలకధారణ చేసి, రాఖీ కట్టి, ఆయురారోగ్యాలు, సర్వాంగ సౌఖ్యం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు తినిపించి సోదరభావాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆప్యాయంగా ఝాన్సి అక్క బాగున్నవా? అని అడిగి,రాఖీ పండుగ శుభాకాంక్షలు అందించారు. రాఖీ పండుగ సోదరుడు–సోదరి అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇది పరస్పర ప్రేమ, రక్షణ, విశ్వాసానికి ప్రతీక అని సీఎం తెలిపారు.

## రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, సౌభ్రాతృత్వంతో జీవించాలని ఆకాంక్ష



**కాటారం,ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చిదినపల్లి గ్రామ పంచాయతీ లోని దంతలపల్లె గ్రామంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో శనివారం రోజున ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా జెండా ఆవిష్కరణ చేసి,ఆదివాసీల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ,స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలిత మాట్లాడుతూ.. సామ్రాజ్య వాదులకు, బహుళ జాతి కంపెనీ లకు,కార్పొరేట్ సంస్థలకు మధ్య బారతంలో అపారమైన ఖనిజ సంపదను దోచి పెట్టడం కోసం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అడవిలో ఉన్న ఆదివాసులను అంతం చేస్తూ హింస నిర్బంధం కొనసాగిస్తున్నదని ధ్వజమెత్తారు.బస్తర్ ప్రాంతంతో 250 పోలీస్ క్యాంపు లను ఏర్పాటు చేసి 8 లక్షల పారా మిలటరీ పోలీసు బలగాలు నిత్యం కూంబింగ్ లతో బూటకపు ఎన్ కౌంటర్ ల ద్వారా ఆదివాసీలను చంపి వేస్తున్నారు అని పేర్కొన్నారు. 2005 లో సల్వాజుడుం,2009 లో ఆపరేషన్ గ్రీనెంట్, 2015 లో ఆపరేషన్ సమాధాన్,24 లో ఆపరేషన్ కార్ పేరుతో 6 నెలల పసిపాప నుంచి 60 సంవత్సరాల వృద్ధుల వరకు చంపి వేస్తున్నారని తెలిపారు.13 నెలల కాలంలోనే 600 ఆదివాసి ప్రజలను ప్రభుత్వం చంపి వేసిందని,ఈ మానవ హింసను నివారించుటకు ఆదివాసులు జీవించే హక్కు కోసం దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు,వామపక్ష పౌరులు,మేధావులు,ప్రజా తంత్ర దేశ భక్తులు ఆదివాసీలకు మద్దతుగా నిలబడాలని లలిత విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల రాజు,జైనీ పోషక్క,గుంటి మైథిలీ,బాలాజీ,కమల,రమ,కోడి గట్టమ్మ,పోలం లక్ష్మీ,సామి కొమురక్క,దయ్యం ఎర్రయ్య,రాజు వెంకటమ్మ,రాకేష్,సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగ పిల్లలతో రాఖీ పండుగ జరుపుకున్న కడియం

### మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్, ఎమ్మెల్యే కడియంశ్రీహరి

**జనగామ నవభూమి ప్రతినిధి:** హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మానసిక వికలాంగ పిల్లలతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం రాఖీ పౌర్ణమి పండుగను ఆనంద సంతోషాలతో జరుపుకున్నారు.ఈసందర్భంగా హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలోచిన్నారులతో రాఖీని కట్టించుకున్నారు. చిన్నారులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ అనురాగాలకు ప్రతీకయిన రాఖీ పండుగను చిన్నారులతో జరుపు కోవడం చాలాసంతోషంగాఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరిఆన్నారు







## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**మహాముత్తారం ఆగస్టు9 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు జాటోత్ వంశీ రాజ్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు గణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంశి రాజ్ మాట్లాడుతూ..దేశానికి సేవ చేయాలనే సంకల్పం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలన్న దృఢనిశ్చయం మరియు యువతలో జవాబుదారితనం,యూత్ కాంగ్రెస్ అనేది కేవలం రాజకీయ వేదికనే కాదు ఇది దేశ సేవ కోసం యువతకి లభించిన గొప్ప అవకాశమన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సామాజిక న్యాయం కోసం పోరాడుతూ, అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడాలని యువతకు దిశా నిర్దేశం చేశారు. దేశ సమగ్రతకు అభివృద్ధికి కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. మన ప్రియతమ నాయకులు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు గార్ల మార్గదర్శకత్వంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంట్ల దేవేందర్ రెడ్డి, కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థాన డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, మహిళా మండల అధ్యక్షురాలు ధర%శీ% సోత్ సుజాత, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రూబీన్ నాయక్, కొండగొర్ల అశోక్, మహాముత్తారం టౌన్ యూత్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, మాహాముత్తారం గ్రామ యూత్ అధ్యక్షులు మాడెం ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు రజాకర్, మారుపాక రాజేంద్రప్రసాద్, హట్కర్ రాకేష్, జోడే విజేందర్, పవన్, వావిళ్ళ రవీందర్, తిరుపతి, కౌశిక్, మాజీ వార్డ్ మెంబర్ దామరకుంట తిరుపతి, గద్దం దేవయ్య, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్కాచెల్లెళ్ళతో రాఖీ కట్టించుకున్న ఈవి శ్రీనివాస్రావు

### రాష్ట్ర ప్రజలకు,అక్కాచెల్లెళ్ళు అన్నదమ్ములకు శుభాకాంక్షలు

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు



**జనగామ నవభూమి ప్రతినిది ఆగస్టు(9)** రాఖీ పౌర్ణమి సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి.శ్రీనివాస్ రావు అక్కాచెల్లెళ్లతో రాఖీని కట్టించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్కాచెల్లెళ్ల మధ్య స్నేహబంధం, ప్రేమాబి .మానాలు ఆప్యానురాగాలు ఎప్పటికీ ఏళ్లవేళలా నిలిచి ఉండాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**మహాముత్తారం ఆగస్టు9 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామపంచాయతీ లో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసీ నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. రాజ్యాంగంలో ఆదివాసి గిరిజనులకు కల్పించిన హక్కులను, చట్టాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు పిల్లి నాగయ్య, కండెల వినోద్, తడాండ్ల శ్రీనివాస్, తడాండ్ల మాంతయ్య, తడాన్ల దేవదాస్, కండెల సమ్మక్క, గౌరవేని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ అధికారి మరణం పట్ల సంతాపం తెలియజేసిన వ్యాపారస్తులు



**భూపాలపల్లి,ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరు నాయక్ శుక్రవారం రోజున రాత్రి సుమారు 11.00 గంటల సమయంలో గుండె పోటుతో మరణించగా విషయం తెలుసుకున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి మరణానికి సంతాప సూచికంగా జిల్లా వ్యాప్తంగా ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాలు మూసి వేసి వారి అంత్యక్రియలో పాల్గొన్నారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కటకం అశోక్,కాటారం మండల అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్,భూపాలపల్లి మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు నలిగేటి సతీష్,కార్య నిర్వాహక కార్యదర్శి ఒల్లాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురియాలని బోరు గుండయ్య స్వామికి వరదపాశంతో ప్రత్యేక పూజలు

**వీపనగండ్ల ఆగస్టు 10 నవభూమి :** వీపనగండ్ల మండల కేంద్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ బోరు గుండయ్య దేవునికి వీపనగండ్ల గ్రామ రైతు కమిటీ అధ్యక్షులు పోతుల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ముంత కృష్ణ యాదవ్, కోశాధికారి ఆవుల నారాయణ గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో బెల్లంతో తయారుచేసిన పాయసం వరదగా పోశారు. గ్రామంలోని గంగమ్మ దేవతకు సుద్దుల వాళ్లు పూజలు నిర్వహించిన అనంతరం ఎద్దుల బండ్లపై తప్పెట్లుతో కురువ డోలు శబ్దాలతో ఊరేగింపుగా గ్రామానికి సమీపంలోని బోరు గుండయ్య స్వామి వద్దకు చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బెల్లంతో తయారుచేసిన పాయసాన్ని స్వామికి వరదగా పోసి వర్షాలు సమృద్ధిగా కురవాలని మొక్కులు చెల్లించారు, స్వామి వారి ఊరేగింపులో గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు





## భూపాలపల్లి జిల్లాలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలి

- ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్
- మండల కేంద్రంలో ఆదివాసీల దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ





**కాటారం,ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఐటిడిఏ ఏర్పాటుచేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు.సబ్ డివిజన్ కాటారం మండల కేంద్రంలో శనివారం రోజున ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి 1994 లో ప్రపంచ ఆదివాసి దినోత్సవం అన్ని దేశాలలో జరుపుకోవాలని సూచించందని, ఆదివాసుల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోహద పడాలని సూచించి 30 సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఆదివాసీలను అభివృద్ధి చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నాడు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 11 మండలాలలో నాలుగు ఆదివాసి తెగలు విస్తరించి ఉన్నప్పటికీ వారి అభివృద్ధిని పట్టించు కోవడంలో ప్రభుత్వాలు పాలకులు వివక్షత చూపుతున్నారని అన్నాడు. జిల్లాలో ట్రైబల్ డెవలప్మెంట్ కార్యాలయం గాని, ఆఫీసర్ లేక పోవడం చూస్తేనే ఎంత అణిచివేత కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు.అదే విధంగా 50 శాతానికి పైగా ఆదివాసీలు ఉన్న గ్రామాల నైన షెడ్యూల్ ఏరియాలో కలిపి నప్పుడే ఆ గ్రామాల అభివృద్ధి చెందే అవకాశం ఉందని,అదే విధంగా కనీసం మైదాన ప్రాంతంలో నైనా ఐటీడీఏ అయిన ఏర్పాటు చేసినప్పుడే సంక్షేమ పథకాలు గాని విద్య ఉపాధి అవకాశాలు కానీ పొందే అవకాశం ఉంటుందని అన్నాడు.ఈ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారం చేయాలని,లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు రామినేని సురేందర్,ఆదివాసీ నాయకులు పోలం సతీష్,శ్రీశైలం,పోలం రాజ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, నాగరాజు,తోట పవన్,జిల్లా ఉపాధ్యక్షులు ఆత్కూరి శ్రీధర్,పోలం విజయ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

### సోలార్ విద్యుత్తును

# పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలి



**జనగామ నవభూమి ప్రతినిధి** :సోలార్ విద్యుత్ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్రెడ్డి నాయకత్వంలోయావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.శనివారం డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ సచివాలయంలో ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఏం సమీక్ష నిర్వహించారు.ఈవీసీలోసాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ ఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి రెడ్కో సిఎండి అనిల తదితరులు పాల్గొనగా జనగామ కలెక్టరేట్ క్యాంపు ఆఫీస్ నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు.ఈసందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ అన్ని జిల్లాకలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్ క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్కు పంపాలని సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లుహైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు.గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రెటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నామన్నారు అందులో అన్నివివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.ప్రభుత్వభవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాలలు ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని





కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయని వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షలఎకరాలభూములనుఅప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు.ఈభూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపు సెట్లు ఏర్పాటుచేయనున్నట్టు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు.నల్లమల డిక్లరేషన్లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించామని ఈనెలలోనే ఆదిలాబాద్జిల్లాలోకొన్నిప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు.ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని కలెక్టర్లు వారంలోగా వివరాలు పంపాలన్నారు. ఈవిషయాల్లో ఎలాంటి సందేహాలున్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, సీఎండీలు, రేడ్కో విసి ఎండిని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు.

### సిఇసి బీహార్లో ఓట్ల తొలగింపు

# చర్యలను వ్యతిరేకించాలి

- సిఇసిపై ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ పోరాటానికి ప్రజాస్వామ్యవాదులు మద్దతివ్వాలి
- అడ్డదారుల్లో ఎన్నికలు ఎలా గెలవాలనే బిజెపి కుట్రలు
- డిసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 9:-** కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు నిర్ణయాన్ని వ్యతిరేకించాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఆందోళనకు ప్రజాస్వామ్య వాదులు మద్దతు ఇవ్వాలని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ కోరారు. శనివారం ఆయనింట్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొడ్డిదారిన ఎలా ఎన్నికలు గెలవాలి, ఎలా రాష్ట్ర ప్రభుత్వాలను పాడగొట్టాలనే ఆలోచన తప్ప బిజెపి ప్రజా సంక్షేమం కోసం పని చేయదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అడ్డదారిన ఓట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారని విమర్శించారు. ఎన్డీఏ కూటమికి ఓట్లు వేయని ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల ఓట్లను జాబితాల నుండి తొలగించి అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లను తొలగించడం సరైనది కాదన్నారు. పౌరసత్వం పేరిట ఓట్లను తొలగించుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మళ్లీ అధికారం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక అడ్డదారులు తొక్కుతుందని ప్రజలందరూ గ్రహించి కేంద్ర ప్రభుత్వ, ఎన్నికల సంఘం చర్యలను వ్యతిరేకించాలని కోరారు. ప్రజాస్వామ్యవాదులు ఇలాంటి చర్యలను ఉద్యమాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బిసి ప్రధానిగా రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఆమోదం తెలపకపోవడం విచారకరమన్నారు. రిజర్వేషన్ విషయంలో బిఆర్ఎస్, బిజెపిలు రకరకాలుగా బురద పూస్తున్నారని, మానుకోవాలని మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, వేములపల్లి కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు కాకునూరీ బసవయ్యగౌడ్, మాలి కాంతరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పల సైదులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహబూబ్అలీ, బక్కరెడ్డి, చలపతిరావు, కోటేశ్వరరావు శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, జవహర్, నెహ్రూ, నాగరాజ్, హరీష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు



**కాటారం,ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో శనివారం రోజున రాఖీ పండుగ సందర్భంగా మహిళా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్నా రెడ్డి లు కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,యూత్ అధ్యక్షులు మహేష్ గౌడ్,మాజీ ప్రజా ప్రతినిధులకు,యువజన నాయకులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియ జేశారు.అలాగే పోలీసు ఉద్యోగులకు,బస్ డ్రైవర్ల కు రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు.స్వీట్లు పంచుకొని పండగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవం





**కల్వకుర్తి,ఆగస్టు 9,నవభూమి న్యూస్:-**అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ దేశంలోనే మూడవ నూతన కేంద్రాన్ని మహబూబ్నగర్ పట్టణ కేంద్రంలో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానిక ి స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అమర్ రాజా గ్రూప్ ఆధ్వర్యంలో రాజన్న ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ దేవశంలోనే మూడవ కేంద్రం ఈరోజు మహబూబ్ నగర్ పట్టణకేంద్రంలో ప్రారంభించడం సంతోషించాల్సిన విషయమని,పాలమూరు నిరుద్యోగయువతకు ఇదొక సువర్ణావకాశమని,గ్రామీణ ప్రాంత యువతకు సాంకేతిక,సాఫ్ట్ స్కిల్ మరియు జీవన నైపుణ్యాలను అందించి,వేలాదిమంది గ్రామీణ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గొప్ప ప్రయత్నం అని,"ఆరు నెలల మల్టీ స్కిల్ టెక్నీషియన్" కోర్సులో బాగంగా ప్రాక్టికల్ %ఔ% థియరీ ట్రైనింగ్ తో పాటు పరిశ్రమల ప్రత్యక్ష అనుభవంతో ఉద్యోగ అవకాశాలు అందిస్తుంది,ఆరు నెలల కోర్సులో ఉచిత బోజన వసతి మరియు రవాణా సౌకర్యం కూడా కల్పిస్తూ మన పాలమూరు గ్రామీణ ప్రాంత యువతకు అందుబాటులోకి వచ్చిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో...టాస్క్ ప్రతినిధుల బృందంతో అమర్ రాజా మరియు రాజన్న ఫౌండేషన్ సబ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసుల పిల్లలు తప్పనిసరిగా విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**మహాదేవపూర్, ఆగస్టు 09, నవభూమి:** మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆదివాసుల దినోత్సవం వేడుకలను శనివారం ఆదివాసీల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏటీడబ్ల్యూఓ క్షేత్రయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు నెల 09 వ తేదిన ప్రపంచవ్యాప్తంగా ఆదివాసుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే నేడు మండల కేంద్రంలో ఆదివాసుల దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆదివాసుల పిల్లలు తప్పనిసరిగా విద్యని అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఆదివాసుల కోసం ప్రత్యేక గురుకులాలు ఆశ్రమ పాఠశాలలను ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయని గుర్తు చేశారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కృషి వల్ల ఈ ప్రాంతంలో ఆదివాసులకు సంబంధించి పూర్వవైవం రానుందని అన్నారు. దానిలో భాగంగానే మహాదేవపూర్ లో డిటిడిఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే విధంగా ఉత్తర్వులు జారీ అయ్యాయని త్వరలోనే కార్యాలయ ఏర్పాటు చేసిన అనంతరం ఆదివాసుల ప్రజలలో నేను ఓ ఆదివాసినై వారి అభ్యున్నతి కోసం నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, ఆదివాసి జె ఏ సి అధ్యక్షుడు గురుసింగ బాపు, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు మడే కుమార్, ఐ టి డి ఏ సాధన సమితి అధ్యక్షులు కుడుమేత సమ్మయ్య దొర, పీసీసీ సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, జీసీసీ డైరెక్టర్ లు రాములు, వెంకటరాజం, తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, ఆదివాసి గిరిజన సంక్షేమ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in


# యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజహరుద్దీన్



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 9:-** యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం శనివారం మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ భవన్ నుండి ర్యాలీగా రౌండ్ వరకు వచ్చి యువజన కాంగ్రెస్ జెండా ఎగురవేసి అనంతరం కేక్ కట్ చేసి యువజన నాయకులు కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అజహర్ మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన యువజన సంఘంగా రికార్డు సృష్టించి అనేక ప్రజా ఉద్యమాలు చేసిన ఘనత యువజన కాంగ్రెస్ కు ఉందన్నారు. అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ యువజన కాంగ్రెస్ ని బలోపేతం చేయడానికి అని వేళలా సహకరిస్తున్నారని, యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక లాంటిదని అనేక సందర్భాలలో చెప్పడం గర్వించదగిన విషయమన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్ట పల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పీసీసీ డెలిగేట్ చిరుమర్రి కృష్ణయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్. హరిప్రసాద్,యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు షేక్ పర్వేజ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఆరిఫ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు నామ అజయ్, సతీష్ నాయుడు, మండల అధ్యక్షులు గాలం వేణు, పొట్టపాక వినయ్ కుమార్, చల్ల మహేష్, చింతకాయల సురేష్, సల్మాన్, చంటి, నాగరాజు, మునవర్, కరీం, మాజీ కౌన్సిలర్స్, ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## బహుజన రాఖీ కార్యక్రమం



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 9:-**మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పీ క్యాంపులో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద శనివారం బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత, ఎస్సీ మహిళా జిల్లా అధ్యక్షులు చిత్రం ఉమా అధ్యర్యంలో బహుజన రాఖీ కార్యక్రమం నిర్వహించారు. రాఖీ కట్టారు. కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ రాజు, బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, గుండెబోయిన నాగేశ్వర్రావు యాదవ్, రాజ్ కుమార్, సత్యప్రకాష్ నాయుడు, వైహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి వజ్రాగిరి అంజయ్య, మైనారిటీ నాయకులు ఇమ్రాన్ పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

### ఆసుపత్రిలో అల్పాహార వితరణ



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 9:-** యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శనివారం మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో రోగుల సహాయకులకు నిత్యం అల్పాహార వితరణ కార్యక్రమంలో భాగంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ దాతృత్వం వహించి అల్పాహారం వితరణ కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ లయన్ లీడర్ డైమండ్ మాశెట్టి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్ష కార్యదర్శులు బి.ఎం. నాయుడు, కూటాల రాంబాబు, లయన్ కోలా సైదులు ముదిరాజ్, నల్గొండ డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ పర్వేజ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు అరిఫ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సతీష్ నాయుడు, శివమణి, మహేందర్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

## సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు


### రైతు బీమాకు 13 వరకు దరఖాస్తు చేసుకోవాలి

### ఇంచార్జి ఎడిఎ సైదానాయక్

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 9:-** మిర్యాలగూడ వ్యవసాయ శాఖ డివిజన్, మండలంలోని రైతులకు ప్రభుత్వం నుంచి సరఫరా చేయబడిన యాంత్రికరణ పరికరాలు రైతులు సబ్సిడీ మీద పొందవచ్చని మిర్యాలగూడ వ్యవసాయ శాఖ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్, మండల వ్యవసాయ అధికారి డి.సైదానాయక్ తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ఈ నెల 25లోగా దరఖాస్తు దరఖాస్తు చేసుకోగలరని కోరారు. జూన్ 15వరకు పట్టా దారు పాస్ బుక్ పొందినవారు రైతు భీమా కోసం ఈ నెల 13లోగా దరఖాస్తు చేసుకోవాల్లన్నారు. దరఖాస్తుపాటు పట్టాదారు పాస్ బుక్ జీరాక్స్, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించాలని ఆయన కోరారు.

## శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మొదటి వార్షికోత్సవం

**నేరేడుచర్ల ఆగస్టు 09 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మొదటి వార్షికోత్సవ సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప ఆలయంలో ఈరోజు ఘనంగా నిర్వహించుకున్నాం. స్వామివారికి అభిషేకాలు హెూమాలు లింగాల అయ్యగార్లచే నిర్వహించడం జరిగింది. అభిషేకాలు హెూమాలు అనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొనతం కృష్ణారెడ్డి దంపతులు, కొనతం చిన్న వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్, కొనతం చిన్న సీతారాం రెడ్డి, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్, కొనతం సత్యనారాయన రెడ్డి, కట్ట గణేష్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, కట్ట గణేష్ రెడ్డి, మన్యం దుర్గారావు,యారవ సురేష్, వెంకట రమణారెడ్డి, దొంతి రెడ్డి కరుణాకర్ రెడ్డి, చింత కుంట్ల పూర్ణచంద్రారెడ్డి , పేరబోయిన వీరయ్య, లక్ష్మారెడ్డి , చిన్న పల్లి శ్రీనివాస్ ,చిట్యాల శ్రీనివాస్ , పొనుగోటి జంగయ్య, పోనుగోటి శ్రీనివాసరావు, సప్పిడి నాగిరెడ్డి, ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి కసిరెడ్డి రాంరెడ్డి ఖమ్మం సీతారాం రెడ్డి, కనకా రెడ్డి, వీరారెడ్డి, షావయ్య ,శివశరణ్ రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





# వనమహెూత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి




**లక్షెట్టిపేట, నవభూమి:-**వనమహెూత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు సూచించారు. బుధవారం లక్షెట్టిపేట మండలంలోని చందారం, దౌడేపల్లి, వెకంట్రావుపేట, కొత్తూర్ గ్రామాల్లో మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నర్సరీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో మొక్కలను నాటి వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మండలంలో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఇంటి నిర్మాణం పనులు వేగంగా పూర్తి అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ, ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. కార్యక్రమంలో వెంకట్రావుపేట పీహెచ్సీ సూపరింటెండెంట్ డాక్టర్ సతీష్, ఎంపీడీవో సరోజ, ఈజీఎస్ ఏపీవో వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.ప్రభుత్వాసుపత్రి పరిశీలన..లక్షెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వం ఇటీవల నూతనంగా నిర్మాణం చేసి ప్రారంభించిన 30 పడకల ఆసుపత్రిని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని పలు వార్డులను తిరుగుతూ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరం అయ్యే మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆసుపత్రి వైద్యులు కృష్ణ, సురేష్, పవిత్ర, స్రవంతిరావు, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తిచేయాలి జిల్లాలోని సీఎస్ఆర్ నిధుల కింద చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎస్ఆర్ నిధుల కింద సింగరేణికి సంబంధించి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. మరుగు కాలువలు, రహదారులు, చెరువు పూడికలు, వీదిదీపాలు, కమ్యూనిటీ హాల్స్ తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి సకాలంలో బిల్లులు సమర్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి పూర్ణచందర్రావు, సింగరేణి అదికారులు పాల్గొన్నారు.

# బాలాపూర్లో భారీ అగ్నిప్రమాదం



**రంగారెడ్డి జిల్లా-నవభూమి:-**రాచకొండ కమిషనరేట్ బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి బాబానగర్లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. అగ్నిప్రమాదం జరగడంతో మంటలు దట్టంగా వ్యాపించాయి. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి అగ్నిమాపక అధికారులు చేరుకొని మంటలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. స్థానికులని సంఘటన స్థలం నుంచి దూరంగా పంపించి వేస్తున్నారు.అయితే ఈ ప్రమాదంలో ఏలాంటి ప్రాణనష్టం జరగలేదని.. కానీ ఆస్తి నష్టం జరిగిందని పోలీసులు తెలిపారు. ఎంతవరకు ఆస్తి నష్టం జరిగిందనేది తెలియాల్సి ఉంది. ప్లాస్టిక్ కంపెనీ కావడంతో మంటలు త్వరగా వ్యాపించినట్లు తెలుస్తోంది. ఈ కంపెనీలో ఉన్న ప్లాస్టిక్ దానా మంటల్లో కాలి బుడిదైంది. ఈ అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణం అయింటుందా..? లేదంటే ఇంకా ఏదైనా కారణలు ఉన్నాయా..? అనే పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇటీవల వరుస అగ్ని ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. బాలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మహానగరంలో భారీ వర్షం



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** నగరంలో భారీ వర్షం కురుస్తోంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతోంది. దీంతో జన సంచారం పూర్తిగా స్థంభించిపోయింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్నగర్, తార్నాక, రామంతాపూర్, అబిడ్స్, చార్మినార్లో భారీ వర్షం పడుతుంది. అలాగే మాదాపూర్, జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, బంజారాహిల్స్ సహా పలు ప్రాంతాల్లో కుంభవర్షం కురుస్తోంది. రోడ్లన్నీ జలమయం కావడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి.
శనివారం నుంచి 15వ తేదీ వరకూ భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు హైదరాబాద్కు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కాగా, భారీ వర్షం కారణంగా రోడ్లపై వాహనాలు నిలిపోయాయి. ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాలనీలు అన్ని జలమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నగరవాసులు తమ ప్రయాణాన్ని వాతావరణానికి అనుగుణంగా ప్లాన్ చేసుకోవాలని వాతావరణ శాఖ సూచిస్తోంది.
వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. పోలీసులు, హైడ్రా విభాగాల అధికారులు సహా కలెక్టర్లను అప్రమత్తం చేసింది. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించింది. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించింది. అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ.. ప్రజల రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపింది. వెంటనే ముందుజాగ్రత్త చర్యలు ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# వ్యభిచార ముఠా చెరలోని బంగ్లా బాలికకు విముక్తి

- పరిచయమైన మహిళ మాయమాటలు నమ్మి దేశం కానీ దేశానికి
- వ్యభిచార ముఠా చెరలోని బంగ్లా బాలికకు విముక్తి
- మాయమాటలు చెప్పి 15 ఏళ్ల అమ్మాయిని భారత్కు తెచ్చిన బంగ్లా మహిళ
- వ్యభిచార ముఠాకు అప్పగింత..6 నెలలుగా బలవంతంగా వ్యభిచారం
- విటుల వెళ్తుతుండగా ఆటో నుంచి దూకి పోలీసుస్టేషన్లోకి బాలిక పరుగు
- సాయం చేయమని పోలీసులకు వేడుకోలు

**హైదరాబాద్-నవభూమి:** పాఠశాలకు వెళ్లి వచ్చే దారిలో పరిచయమైన మహిళ మాయమాటలు నమ్మి దేశం కానీ దేశమొచ్చి వ్యభిచార కూపంలో ఇరుక్కొని ఆరు నెలలుగా నరకయాతన అనుభవిస్తోన్న ఓ బంగ్లాదేశీ బాలికను హైదరాబాద్ పోలీసులు రక్షించారు. ఆ బాలికతో బలవంతంగా వ్యభిచారం చేయించిన బండ్లగూడ ఇస్మాయిల్నగర్కు చెందిన హాజిరా బేగం(41), మెహదీపట్నం మురాద్నగర్కు చెందిన షహనాజ్ ఫాతిమా (32), హాఫిజ్ బాబానగర్ సీ బ్లాక్కు చెందిన మహ్మద్ సమీర్(23)ను అరెస్టు చేశారు. చాంద్రాయణగుట్ట ఏసీపీ ఏ.సుధాకర్ కేసు వివరాలను వెల్లడించారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాకు చెందిన బాధిత బాలిక(15) తొమ్మిదో తరగతి విద్యార్థిని. రోజూ పాఠశాలకు వెళ్లొచ్చే క్రమంలో రూప అనే మహిళతో ఆమెకు పరిచయమైంది. కొద్దిరోజుల్లోనే బాలికకు దగ్గరైన రూప.. తనతో వస్తే భారత్లోని పర్యాటక ప్రదేశాలను చూపిస్తానని నమ్మబలికింది. తల్లిదండ్రులు, స్నేహితులకు విషయం చెప్పవద్దని చెప్పింది. రూప మాటలు నమ్మిన బాధిత బాలిక ఆమె వెంట వచ్చేందుకు సిద్ధమైంది. దీంతో ఓ రోజు తల్లీకూతుళ్లమంటూ రూప, బాధిత బాలిక అర్ధరాత్రి వేళ ఓ పడవలో నదిని దాటి కోల్కతా చేరుకున్నారు. అక్కడి నుంచి రైలు మార్గంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్ వచ్చారు. అనంతరం వ్యభిచారం నిర్వహించే మెహదీపట్నానికి చెందిన షహనాజ్ ఫాతిమాకు ఆ బాలికను అప్పగించి రూప వెళ్లిపోయింది. ఆ మరుసటి రోజు షహనాజ్ ఆ బాలికను హాజిరా బేగంకు అప్పగించింది. కొద్దిరోజులు బాలికను ఇంట్లో బంధించిన హాజీరా.. నువ్వు అనుమతులు లేకుండా భారత్లోకి వచ్చావు, ఎవరికైనా తెలిస్తే జైలుకి వెళతావు.. అంటూ భయపెట్టి బలవంతంగా వ్యభిచారంలోకి దింపింది. అనంతరం మహ్మద్ సమీర్ ఆటోలో నిత్యం విటుల వద్దకు పంపించేంది. ఇలా, ఆరు నెలలుగా నరకయాతన అనుభవిస్తున్న బాలిక.. రోజు ఆటోలో వెళ్లేటప్పుడు ఓ పోలీసుస్టేషన్ను చూసేది. ఈ క్రమంలో శుక్రవారం ఆటోలో నుంచి దూకి పోలీసుస్టేషన్లోకి పరుగుతీసి తనకు జరిగిన అన్యాయాన్ని పోలీసులకు చెప్పి సాయం కోరింది. బాలిక ఇచ్చిన సమాచారం మేరకు మురాద్నగర్లోని షహనాజ్ ఫాతిమా స్థావరంపై దాడి చేసిన పోలీసులు అక్కడ పశ్చిమ బెంగాల్కు చెందిన ముగ్గురు మహిళలను గుర్తించారు. వారితోనూ బలవంతంగా వ్యభిచారం చేయిస్తున్నట్టు గుర్తించారు. ఇక, హాజిరా, ఫాతిమా, సమీర్ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. రూప, హైదరాబాద్కు చెందిన సర్వర్ కోసం గాలిస్తున్నారు. బాధిత బాలికను సంరక్షణ కేంద్రానికి తరలించారు. బాలిక తల్లిదండ్రులను సంప్రదించేందుకు బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం ద్వారా ప్రయత్నిస్తున్నారు. కాగా, హైదరాబాద్, పాతబస్తీ ప్రాంతంలో వ్యభిచారం చేస్తున్న వారిలో వందలాది మంది బంగ్లాదేశీ

## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



**మహాముత్తారం ఆగస్టు 9 నవభూమి:** అన్నాచెల్ల అనుబంధానికి ప్రతీకైనా రక్షాబంధన్ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. సోదరి సోదర భావంతో జీవితాంతం ఒకరికి ఒకరు తోడుగా నిలవాలని హృదయపూర్వకంగా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అన్న తమ్ముళ్లకు అక్క చెల్లెలు రాఖీ కట్టి ఒకరికి ఒకరు జీవితానికి ధైర్యాన్ని కల్పించుకున్నారు. సంవత్సరానికి ఒక రోజు వచ్చే రాఖీ పండుగ అన్నాచెల్లెల అనుబంధాన్ని గుర్తుచేసింది. సుదూర ప్రాంతాల నుండి సైతం రక్త బంధం కోసం ప్రయాణం చేసి అన్నా తమ్ముళ్లకు రాఖీ కట్టిన ఘనత మన అక్క చెల్లెలది.

## ఘనంగా తిరుపతిరెడ్డి జన్మదినం




**మద్దూర్, నవభూమి:-**కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి జన్మదినాన్ని పార్టీ కోస్గి మండల నాయకులు స్థానిక శివాజీ చౌరస్తాలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. కార్యకర్తలకు అండగా ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధికి తిరుపతిరెడ్డి చేస్తున్న సేవలను నాయకులు కొనియా డారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు తూం భీమ్రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రఘువర్ధన్రెడ్డి, నాయకులు అన్నకిష్టప్ప, నరేందర్, బెజ్జురాములు, మహేందర్గౌడ్, ప్రభాకర్, హరి తదితరులున్నారు. అదేవిధంగా, గుండుమాల్లోని శివాజీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విక్రమ్రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేశారు.

## అక్షరాస్యత పెంచడానికే ఉల్లాస్



**మహబూబ్నగర్ నవభూమి:-**సంపూర్ణ అక్షరాస్యతను సాధించేందుకు ఉల్లాస్ కార్యక్రమం తోడ్పడుతోందని డీఈవో ప్రవీణ్కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో ఉల్లాస్ కార్యక్రమంపై మండల రిసోర్స్ పర్సన్స్కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈవో హాజరై మాట్లాడారు. 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులకు అక్షరాలు నేర్పేందుకు ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందుకోసం గ్రామాల్లో స్వచ్ఛందంగా వలంటీర్లు బోధన చేయాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కీలకమని వయోజన విద్యా జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్రెడ్డి అన్నారు. ఈనెల 11వ తేదీలోపు గ్రామంలోని నిరక్షరాసులను గుర్తించి ఉల్లాస్ యాప్లో నమోదు చేయాలన్నారు. మండల స్థాయి రిసోర్స్ పర్సన్లు తమ మండలాల్లోని టీచర్లకు అక్షర వికాసం పుస్తకంపై శిక్షణ ఇవ్వాలన్నారు. రిసోర్స్ పర్సన్స్ రవి, సుధాకర్రెడ్డి పాల్గొన్నారు.

## గుండెపోటుతో తహసీల్దార్ మృతి



**నెన్నెల, నవభూమి:-** నెన్నెల తహసీల్దార్ ముదమల్ల జ్యోతి ప్రియదర్శిని (50) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. ఆమె స్వస్థలం జగిత్యాల కాగా ఒంటరిగా సీసీసీ నస్పూర్లో నివాసం ఉంటున్నారు. మంగళవారం నెన్నెలలో విధులు ముగించుకొని సీసీసీలోని ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి తనకు చాతిలో నొప్పి వస్తోందని ఆసుపత్రికి వెళ్లేందుకు వెంటనే ఇంటికి రావాలని తన కారు డ్రైవర్కు ఫోన్చేసి చెప్పారు. డ్రైవర్ ఇంటికి వచ్చి చూసే సరికి అపస్మారకస్థితిలో పడిపోయి ఉన్నారు. పొరుగువారి సహకారంతో ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందారని ధ్రువీకరించారు. కోటపల్లి, చెన్నూరు మండలాల్లో తహసీల్దార్గా, బెల్లం పల్లి ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా సేవలదించిన జ్యోతి ప్రియదర్శిని గత నెల 9న బదిలీపై నెన్నెలకు వచ్చారు. అనతి కాలంలోనే ప్రజలు, అధికారుల్లో మంచిపేరు తెచ్చుకున్నారు. మంగళవారం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బంది పెట్టకుండా పనులు చేసి పెట్టాలని సూచించారు. ఆమె మాట్లాడిన ఆఖరు మాటలను సిబ్బంది మననం చేసుకున్నారు. ప్రజాసేవ కోసం తమ తహసీల్దార్ తపించేవారని సిబ్బంది పేర్కొన్నారు. అధికారులు, నాయకులు ఆమె పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. జగిత్యాలలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

### తహసీల్దార్ మృతికి నివాళి

**మంచిర్యాల-నవభూమి:** నెన్నెల తహసీల్దార్ జ్యోతి మృతికి బుధవా రం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులు నివాళు లర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తహసీల్దార్ జ్యోతి భౌతి కకాయానికి బీఆర్ఎస్ నాయకులు నివాలులర్పించారు. పడాల రవి, తిరుపతి, సుబ్బన్న, కుమార్, రాజు పాల్గొన్నారు.
**మందమర్రిరూరల్:** మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సతీష్కుమార్, సిబ్బంది సంతాపం తెలిపారు. ఆర్ఐ గణపతి, ఆపరేటర్ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.